# అక్రమార్కుల గుండెల్లో దడ

హైడ్రా దూకుడుతో హడలెత్తుతున్న అక్రమార్కులు


శివారు మున్సిపాలిటీల్లోని కబ్జాలపై ఫోకస్ పెట్టాలంటున్న ప్రజలు



మేడ్చల్, ఆగస్టు 27 (ప్రజాస్వరం ) : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా చేపడుతున్న చర్యలతో మేడ్చల్ నియోకవర్గ పరిధిలోని అక్రమార్కుల గుండెల్లో దడ పుడుతోంది. చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తూ అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకుంటుండడంతో శివారు మున్సిపాలిటీల్లో ఆక్రమణలు చేపట్టిన వారు ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం హైడ్రా చర్యలు నగరంలోనే చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో త్వరలో శివారు మున్సిపాలిటీల్లోని కబ్జాలపై సైతం ఫోకస్ పెట్టాలని త్వరలో పలువురు స్థానికులు హైడ్రా అధికారులను కోరే అవకాశం ఉంది. హైడ్రా అధికారుల పనితీరుపై కాంగ్రెస్ ప్రభుత్వంలోని సొంత పార్టీ నేతలతో పాటు పలు ప్రతిపక్ష పార్టీలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలతో పాటు పలు గ్రామాల్లో చెరువు శిఖాలు అన్యాక్రాంతం అవుతూ కబ్జాల గురవుతున్నా నీటి పారుదల శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మేడ్చల్ పెద్ద చెరువు, గుడ్లపోచంపల్లిలోని నీలం చెరువు ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోవడం పట్ల అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని పూడూరు గ్రామ ఎర్ర చెరువు ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు ఉన్నాయని, పందులకుంట చెరువు కాల్వలను కొందరు కబ్జా చేసి వెంచర్ నిర్మిస్తున్నారని గ్రామస్తులు ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు చేసినా సందర్భాలున్నాయి. అధికారులు వెంటనే వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా హైడ్రా అధికారులు శివారులోని కబ్జాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. శిఖం, బఫర్, ఎఫ్‌టీల్‌లో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ ఇరిగేషన్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య




మేడ్చల్, ఆగస్టు 27 (ప్రజా స్వరం) : ప్రభుత్వం కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించి వాటి అమలకు చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చెప్పిన విధంగా కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నగరం శివారులోని చర్చిగాగిల్లాపూర్ లో ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణంలో హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్, బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్ నేతలు మూడు రోజులుగా కొనసాగిస్తున్న ఆమరణ నిరాహారదీక్ష శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీసీ సమాజం మీరు చేస్తున్న దీక్షకు మద్దతుగా ముందుకు వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి కుల సంఘం, ప్రతి బీసీ సంఘం, ప్రతి బీసీ నాయకుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఈ డిమాండ్ నెరవేర్చక పోతే బీసీ విద్యార్థులు బీసీ మేధావులు బీసీ ప్రజాస్వామ్యవాదులు అందరు నిరసనలు చేస్తారని ఆయన వెల్లడించారు. బీసీ జనసభ అధ్యక్షులు రాజారాంయాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ పోరాట యోధులు ఉన్నారని నేడు తెలంగాణ అమరవీరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం ఉధృతం చేస్తారని తెలిపారు. సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి విడనాడాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రక్రియను చేపట్టాలని హెచ్చరించారు లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి కేవీ గౌడ్, బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్‌గౌడ్, వర్కర్స్ పార్టీ అధ్యక్షులు రాయబండి పాండురంగా చారి, బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్ పటేల్, హిందూ బీసీ ఆజాదిసంగ్ అధ్యక్షులు దేశం మహేశ్‌గౌడ్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబ్బకోటి ఆంజనేయులు ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ చింతలగారి వెంకటస్వామి పటేల్, హిందూ బీసీ మహాసభ నాయకులు కుంటి విజయకుమార్ మాదిగ, కులగనన సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ అవ్వరు వేణు కుమార్, జీడి వెంకటేష్, మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మేడ్చల్, ఆగస్టు 27 (ప్రజా స్వరం) : బోడుప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రెష్ యాదవ్, మేయర్ అజయ్‌కుమార్ యాదవ్‌లు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో మేడ్చల్ నియోజకవర్గానికి రూ.10 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని వాటిలో నుంచి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఒక కోటి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలు డివిజన్‌లలో కమ్యూనిటీ హాల్‌లు, డ్రైనేజీ పనులకు మంగళవారం వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవ చేసి ప్రజల్లో మరింత ఆదరణ పొందుతామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నర్సింహా రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, పులగండ్ల హేమలత జంగారెడ్డి, రాసాల వెంకటేష్ యాదవ్, దానగళ్ల అనితయాదగిరి, బింగి జంగయ్యయాదవ్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ బీబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, సుమన్‌నాయక్, కొత్త చందర్‌గౌడ్, సీసా వెంకటేష్‌గౌడ్, కిరణ్‌కుమార్‌రెడ్డి, కుర్రి శివశంకర్, మున్సిపల్ అధికారులు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు భూ సమస్యల పరిష్కారానికి కృషి

### బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్



మేడ్చల్, ఆగస్టు 27 (ప్రజా స్వరం ) : బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న వక్ఫ్ బోర్డు భూ సమస్యకు పరిష్కారం చూపేందుకు తన వంతు కృషి చేస్తానని బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్ తెలిపారు. మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ సర్వే నెంబర్‌లలో ఉన్న వక్ఫ్ బోర్డు భూములకు పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతూ మంగళవారం మహబూబ్‌నగర్ ఎంపీ, జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలు డీకే అరుణను ఆయన తన బృందంతో కలిసి విజ్ఞప్తి చేశారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న వక్ఫ్ బోర్డు భూ సమస్యకు పరిష్కారం చూపేందుకు జేపీసీ దృష్టికి తీసుకెళ్ళాలని కోరామన్నారు. పట్టా భూములను లే అవుట్ చేసి అనేక సంవత్సరాలుగా నివాసముంటున్న ఇంటి స్థలాలు కూడా అర్ధాంతరంగా వక్ఫ్ బోర్డు భూమి అంటూ క్రయవిక్రయాలు నిలిపిన విషయాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వక్ఫ్ స్థలం కాదనే రుజువులను ఆమెకు అందజేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రిజిస్ట్రేషన్లు నిలిపివేసిన విషయం వివరించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, జేఏసీ నేతలు శ్రీధర్ రెడ్డి, ధనుంజయ్, కులకర్ణి, పవన్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడ్చల్, ఆగస్టు 26 (ప్రజాస్వరం) : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన బి.సుగుణకు రూ.45 వేలు, జి.సుగుణమ్మకు రూ.21వేల చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తుడుం గణేశ్ మాట్లాడుతూ ఆపదలో వుండి, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి, ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి చొరవ వల్ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మేడ్చల్ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో అందజేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్, కోఆప్షన్ సభ్యులు అలీ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా విగ్రహ ప్రతిష్ట

మేడ్చల్, ఆగస్టు 27 ( ప్రజా స్వరం ) : జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మేయర్ దొంతగాని శాంతి కోటేశ్‌గౌడ్ దంపతులతో కలసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## తూముకుంటలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు





మేడ్చల్, ఆగస్టు 27 ప్రజాస్వరం : శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌లో శ్రీ సీతారామ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ప్రత్యేక పూజలు, పల్లకి సేవ, ఉట్టి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ఉన్నత పాఠశాల, సెంట్ మేరీస్ హై స్కూల్, దక్ష స్కూల్ విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీసీతారామస్వామి ఆలయం మాజీ చైర్మన్ దాసరి గోపాల్‌రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో శ్రీ సీతారామ స్వామి ఆలయం పూజారి రామాచార్యులు, క్లార్క్ వసంత్, డాక్టర్ సింగం రామారావు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్‌రెడ్డి, మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పట్నం నర్సింహరెడ్డి, శ్రీసీతారామ స్వామి ఆలయం మాజీ ధర్మకర్తలు పట్నం నర్సింహరెడ్డి, ఏల్లేంకి భారతి, మున్సిపల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మారెడ్డి, పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999